www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

www.nagaranijam.com

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక : 258 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 7 ఆదివారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹3 |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| Volume : 13 | Issue : 258 | Rangareddy | Editor : Yela.Purushotham | 7 Sunday, December 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

## గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలో రోల్ మోడల్‌గా నిలుస్తుంది

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు

**అధికారులతో కలిసి పరిశీలన**





**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 6 ( నగరనిజం )** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిషా ట్మకంగా ఈనెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే రోల్ మోడల్ గా నిలుస్తు ందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను రాష్ట్ర రెవె న్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. అనంతరం అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మీడి యాతో మాట్లాడారు... ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి అనేక రంగాల్లో విశేష గుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. గడచిన రెండు సంవత్సరా లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లతోపాటు 2037 విజన్, 2047 విజన్ ఈ రెండు సెక్టార్లకు సంబంధించిన ప్రభుత్వ లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరిం చబోతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈరోజు సమ్మి ట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, గడువులోగా పూర్తి స్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలో అభివృద్ధి చెందిన పోటీ పడే విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సూచిం చారు. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నా మని, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సమ్మిట్ పై ఇండిగో విమానాల రద్దు ప్రభావం ఏమాత్రం చూపదని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై ఎప్పటికప్పుడు వచ్చే అతిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశీస్తున్నారని చెప్పారు. మంత్రి వెంట ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను చార్మినార్ జోన్‌లో విలీనం చేయకూడదు

- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- బడంగ్ పేట్‌ను ప్రత్యేక జోన్‌గా వెంటనే ప్రకటించాలి:

**శ్రీరాములు అందెల**




**బడంగ్పేట్ డిసెంబర్ 6 (నగరనిజం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న 27 అర్బన్ మున్సిపా లిటీలను జిహెచ్ఎంసి లో విలనం చేస్తూ వాటికి జోన్ లను కేటాయిస్తూ విడుదలై నటువంటి జీవోలో భాగంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను సౌత్ జోన్ లో ఉన్నటువంటి చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి, రామిడి వీర కర? రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బడం గ్పేట్ కో బచావో కార్యక్రమంలో భాగం గా నిర్వహించినటువంటి మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచా ర్జ్ అందెల శ్రీరాములు హాజరై సంఘీ భావం తెలిపారు. ఈ సందరరేగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ మెప్పు కోసమే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుం దని... మెజారిటీ ప్రజల అభిప్రాయానికి గౌరవించి వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కి యావత్ తెలంగాణ ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్తారని మండిప డ్డారు. అనంతరం అందెల శ్రీరాములు మాట్లాడుతూ బడంగ్ పేటను చార్మినార్ లో విలీనం చేయడం ద్వారా మరో 20 సంవత్సరాలు మన ప్రాంతం వెనుకబడు తుందని ఎలాంటి అభివృద్ధికి నోచుకో మని తెలిపారు. పాతబస్తీ లోని హిందువులందరూ అక్కడి బాధలు భరిం చలేక ఈ ప్రాంతంలో ప్రశాంతంగా నివసిస్తున్నారని మళ్లీ ఈ ప్రాంతాన్ని తీసుకెళ్లి చార్మినార్ లో కలిపి వారి మనో భావాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దెబ్బతీసిందని ఆరోపించారు. వెంటనే బడంగ్ పేట్ ను ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**బందుకు సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు.**

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయ కులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ నాయకులు, వివిధ కాలనీ అధ్యక్షులు, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- ఏబీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ

**కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష?మాచారి..**



**మొయినాబాద్, డిసెంబర్ 06(నగర నిజం):** ఉన్నత విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కలుసుకొని జ్ఞాపకాలు నెమరు వేసుకోవడం అభినందనీయమని జె బి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ పిసి క ృష?మాచారి అన్నారు. శనివారము మండల పరిధిలోని అమ్మడాపూర్ చౌరస్తాలో గల జిబి ఇంజనీరింగ్ కళాశాలలో 1998 సంవత్సరంలో అప్పటి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించిన వారందరూ శనివారము జేపీ విద్యాసంస్థల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందరరేగా జిబి విద్యాసంస్థల సెక్రటరీ జెవి క ృషా?రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు 240 మంది విద్యార్థుల సంఖ్యతో ప్రారంభమైన సంస్థ నేడు 4,500 మంది విద్యార్థులు కలిగి విశాలమైన క్యాంపస్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని సూచించారు విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ వివిధ కార్యక్రమాలు పోటీలు కార్యక్రమాలు నిర్వహించి గెలుపుని వారికి బహుమతి అందజేశారు దీంతో విద్యార్థులు అందరూ ఒక్కసారిగా సంబరపడ్డా రు జూనియర్ విజ్ఞాన్ అభ్యసించిన వారందరూ ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తూ వివిధ దేశాలలో ప్రాంతాలలో విదేశాలలో ఉద్యోగాలు సాధించిన ఘనత వారి ప్రగతికి సంతోషమని తెలిపారు పూర్వ విద్యార్థులు సమస్త విజన్ నెరవేర్చడం చూస్తే సంతోషం అనిపిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కోఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బండోనీగూడలో పసుల బుచ్చయ్య ఇంటింటి ప్రచారం

- కత్తెర గుర్తుకు ఓటేద్దాం పాసుల బుచ్చయ్య ను గెలిపిద్దాం
- 4వార్డు నెంబర్ అభ్యర్థి బండ పద్మమ్మ కుమార్, గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేద్దాం



**షాద్ నగర్, 6 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండలం లోని బండోనీగూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి పసుల బుచ్చయ్య కత్తెర గుర్తుకు మద్దతుగా శనివారం విస్త ృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటి ప్రజలను కలుస్తూ సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందరరేగా గ్రామంలోని నాలుగో వార్డ్ నెంబర్ అభ్యర్థి బండ పద్మమ్మ కుమార్ కురుమ గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి విజయం సాధింపజేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ అభివ ృద్ధి, తాగునీటి సమస్యలు, రోడ్డు విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం వంటి అంశాలను ప్రజల ముందు ఉంచుతూ గెలుపుకు మద్దతు కోరారు. ఈ ప్రచారంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు. కత్తెర గుర్తుకు పూర్తి మద్దతు ఇస్తామని, గ్రామ అభివ ృద్ధి కోసం తమ ఓటు ఉపయోగిస్తామని గ్రామస్థులు ధ ృవీకరించారు.

## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్...

- అల్లు సినిమాస్ కొత్త ప్రయోగం
- 75 అడుగుల వెడల్పుతో సరికొత్త స్క్రీన్

**టెక్నాలజీని తీసుకొస్తున్న అల్లు సినిమాస్**

హైదరాబాద్ సినీ ప్రియులకు అల్లు సినిమా స్ ఓ శుభవార్త అందించింది. దేశంలోనే అతిపెద్ద డాల్బీ సినిమా స్క్రీన్‌ను నగరంలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ప్రేక్షకులకు సరికొత్త వీక్షణ అనుభూతిని అందించే లక్ష్యంతో ఈ భారీ థియేటర్‌ను సిద్ధం చేస్తున్నారు. ఈ డాల్బీ సినిమా స్క్రీన్ ఏకంగా 75 అడుగుల వెడల్పుతో ఉండను ంది. అత్యుత్తమ విజువల్స్ కోసం ఇందులో డాల్బీ విజన్, డాల్బీ 3డీ ప్రొజెక్షన్ టెక్నాల జీని ఉపయోగించనున్నారు. దీనికి తోడు ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేసే డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌ను కూడా జతచేస్తు న్నారు. వీక్షకులకు ఎలాంటి ఆటంకం లేకుం డా సినిమాను ఆస్వాదించేందుకు 'పిచ్-బ్లాక్ స్టేడియం సీటింగ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూ స్తున్న 'అవతార్: ఫైర్ అండ్ యాష్' సినిమా ప్రదర్శనతో ఈ సరికొత్త డాల్బీ స్క్రీన్‌ను ప్రారంభించాలని నిర్వాహకులు యోచిస్తున్నా రు. ఈ నేపథ్యంలో ఈ కొత్త థియేటర్ ఎప్పు డు ప్రారంభమవుతుందా అని నగరవాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ దర్శ క దిగ్గజం జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి 'అవతార్: ఫైర్ అండ్ యాష్' డిసెంబరు 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం కోసం భారత్ లోనూ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

- నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్
- కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 6 ( నగరనిజం ) :** మృతురాలి కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన పెరుమల్ల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ శనివారం మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లక్ష్మమ్మ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లక్ష్మమ్మ మృతి తీరని లోటని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు వీఆర్ ఫౌండేషన్ బాసటగా నిలుస్తుందన్నారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూత నివ్వడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. పెరుమల్ల లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను మానవతావాదులు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం, మాజీ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వి6 జర్నలిస్ట్ మంచర్ల నర్సింగ్ రావుకు చెన్నం అశోక్ చేయూత

- నర్సింగ్ వైద్య ఖర్చులకోసం 25 వేల ఆర్థిక సాయం అందించిన మాజీ కౌన్సిలర్ అశోక్
- జర్నలిస్ట్ నర్సింగ్ రావు త్వరగా కోలుకోవాలని అశోక్ ఆకాంక్ష

**రాజేంద్రనగర్,డిసెంబర్ 6 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో ఇటీవల గుండెపోటుతో తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వి6 జర్నలిస్ట్, టీయూడబ్ల్యుజే సభ్యుడు మంచర్ల నర్సింగ్ రావు కు గొల్లపల్లి 9వ వార్డు మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ చేయూతనందించారు. నర్సింగ్ త్వరగా కోలుకోవాలని ఆయన వైద్య పరీక్షల కోసం 25 వేల ఆర్థిక సాయం అందించిన అశోక్.... నర్సింగ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శంషాబాద్ లోని మధురానగర్ కాలనీకి చెందిన మంచర్ల నర్సింగ్ రావు ప్రస్తుతం వి6 మరియు వెలుగు దిలపత్రికలో విలేకరిగా పనిచేస్తున్నారు. అయితే ఇటీవల శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ నర్సింగ్ ఆ తర్వాత గుండెపోటుతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. గుండెపోటుతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తడంతో గత 20 రోజులుగా ఆయన ఆస్పత్రిలో



చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ కు చెందిన పలువురు నేతలు, మానవతావాదులు నర్సింగ్ వైద్య ఖర్చులకోసం ఆపన్న హస్తం అందించారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని గొల్లపల్లి 9వ వార్డు మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ నేను సైతం



అంటూ జర్నలిస్ట్ నర్సింగ్ రావు ను ఆదుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు ఆయన వైద్య ఖర్చులకోసం 25 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. నిత్యం జర్నలిస్టు వృత్తిలో హుషారుగా ఉండే నర్సింగ్ గుండెపోటుతో తీవ్ర అనారోగ్యానికి గురి కావడం పట్ల అశోక్ విచారం వ్యక్తం చేశారు. జర్నలిస్టు నర్సింగ్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## విధ్యార్థులు ' డాక్టర్ అంబేద్కర్ ' ను సూర్తీగా తీసుకోవాలి

- పట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక




**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 6 ( నగరనిజం ) :** విధ్యార్థులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను సూర్తీగా తీసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల స్టాఫ్ క్లబ్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రాధిక మాట్లాడుతూ... భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషిని కొనియాడారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడిగా, దీనజనుల కల్పతరువుగా బాబా సాహెబ్ చేసిన పోరాటం అసమానమని కొనియాడారు. పేదరికంలో పుట్టి ఎన్నో ఉన్నత డిగ్రీలను సాధించి, అపారమైన విజ్ఞానాన్ని తన రచనల ద్వారా అందించిన అంబేద్కర్ నేటి విద్యార్థులకు ఆదర్శం కావాలని, విద్యార్థులందరూ ఆయనను సూర్తీగా తీసుకుని చదువులలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. సురేశ్ , జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు డా.రమేశ్, డా.చింతల రాకేశ్ భవాని, డాక్టర్ రచన అధ్యాపకులు డివి రావు, డిఎస్ఎస్ఆర్ కృష్ణ , సురేశ్, హృదయ రాజు, డా. నర్సింగరావు డా. సురేఖ డా. నీలిమ, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్బీ పల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎమ్మే యాదమ్మ ఇంటింటి ప్రచారం వేగం





- ప్రచారంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి ఎమ్మెస్ శ్రీలత సత్యనారాయణ



**షాద్ నగర్, 6 డిసెంబర్ (నగర నిజం) :** కొత్తూరు మండల పరిధిలోని ఎస్బీ పల్లి గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న ఎమ్మే యాదమ్మకు గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ ఆమె కుమారుడు, మాజీ జెడ్పిటిసి నాయకుడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని స్థానికులకు హామీ ఇస్తూ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం, స్వచ్ఛమైన పరిపాలన కోసం ఉంగరం గుర్తుకు ఓటేయాలని కోరుతూ ప్రచారం సాగింది.గ్రామ ప్రజలు పలువురు కూడా అభ్యర్థికి తమ మద్దతు ప్రకటించినట్లు తెలుస్తోంది.



## కత్తెర గుర్తుకొట్టేద్దాం బండి రాజు ముదిరాజ్ ని గెలిపిద్దాం





**షాద్ నగర్, 6 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బండి రాజు గురువారం గ్రామంలో కత్తెర గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అభ్యర్థి బండి నీలమ్మ పాల్గొని బండి రాజుకు మద్దతుగా కత్తెర గుర్తు ఓటు ప్రచారం చేశారు.గ్రామ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ, అభివృద్ధి పనులకు తన ఓటు అని ప్రజలతో కోరారు. గ్రామ అభివృద్ధి, శుద్ధ జలాలు, రహదారుల మరమ్మతులు, వెలుతురు వంటి అంశాలను ముఖ్య ప్రాతిపదికగా తీసుకుని పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం






- బండి రమేష్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 (నగర్ నిజాం ప్రతినిధి):** స్వయంకృషితో దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్‌లో బాబ్జి ఆధ్వర్యంలో, అలాగే బోయిన్‌పల్లిలో దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తరువాత మాట్లాడుతూ బండి రమేష్, "ఏమీ లేని స్థాయి నుంచి దేశ అత్యున్నత స్థాయికి ఎదగడం సామాన్య విషయం కాదు. అలాంటి మహనీయుడి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన డాక్టర్ అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయమైనవి" అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్, అప్పారావు, శివ చౌదరి, నలినీకాంత్, శ్రీరాములు, రాజు ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్ రాజేందర్, అస్లాం సోఫీ, షహేన్షా, గౌస్, అక్రమ్, అస్లాం పాషా, రజిత, సంధ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.





## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా




- దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్
- శంషాబాద్ (మం) పెద్ద షాపూర్ లో సుడిగాలి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి సునీత సత్యనారాయణ గౌడ్
- కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

**రాజేంద్రనగర్,డిసెంబర్ 6 (నగరనిజం ప్రతినిధి):** ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో పెద్ద షాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఆమె ఓటర్లను ప్రాధేయపడ్డారు. గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని శనివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి సునీత సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలతో కలిసి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. మహాత్మా గాంధీ తో పాటు దివంగత జైహింద్ విగ్రహాలకు ఘనంగా నివాళి అర్పించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్న




ఆమె.... ఓట్ల కోసం అభ్యర్థించారు. గతంలో పెద్ద షాపూర్ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని సునీత సత్యనారాయణ గౌడ్ గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించి గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ గా తనకు అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో పెద్ద షాపూర్ గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని సునీత సత్యనారాయణ గౌడ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. మరోవైపు పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా తన సతీమణి దేవులపల్లి సునీతను ఆశీర్వదించాలని మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గౌస్ పాషా, పార్టీ నేతలు సత్యనారాయణ గౌడ్, జిల్లా జగదీష్ ముదిరాజ్, జిల్లా విశాల్ ముదిరాజ్,బౌద్ధం కపిల్,ఉదయ్, శ్రీధర్ గౌడ్,శ్రీకాంత్,రామ్మోహన్,జిల్లా శ్రీనివాస్ ముదిరాజ్,నాగం గిరి, బొర్రా శేఖర్ ముదిరాజ్,రవికాంత్, నందు గౌడ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. కురుమిద్ద రూపురేఖలు మారుస్తా





- అభివృద్ధే ధ్యేయం, ప్రజాసేవే మా లక్ష్యం
- అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అండగా ఉంటా
- అవకాశవాదుల ప్రోలోభాలకు లొంగొద్దు
- ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి
- నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తా
- కురుమిద్ద గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గోపలి ఎమీమా

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 6 ( నగరనిజం ) : తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కురుమిద్ద గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గోపలి ఎమీమా గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ... మండలంలోని కురుమిద్ద గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, గ్రామస్థుల మద్దతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే నాయకురాలిని సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యేకంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి ఓటు ద్వారా మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని గ్రామ ప్రజలను ఆమె కోరారు.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన గీతా స్కూల్ తూప్రాన్ విద్యార్థిని




మెదక్ బ్యూరో: నగర నిజం::తూప్రాన్: మెదక్ జిల్లా కేంద్రం లోని వెస్లీ ఉన్నత పాఠశాలలో 4,5 తేదీలలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థిని చక్కని ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. “వ్యర్థ పదార్థాల నిర్వహణ... ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం” అనే అంశంపై బి.మహతి ( తొమ్మిదవ తరగతి) తయారు చేసిన ప్రాజెక్ట్ జిల్లా స్థాయి ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది.అలాగే ...” ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ” అనే అంశంపై జరిగిన చర్చా సమూహం (సెమినార్) లో నిర్మాణాత్మక చర్చ ద్వారా పి.చిన్మయి ( తొమ్మిదవ తరగతి) జిల్లా స్థాయి తృతీయ బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష , డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త,భరత్,మౌనిక, ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వర్ తో పాటు సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## మూగజీవాల నివాసం తగలబెట్టిన ల్యాండ్ ఓనర్ - జవహర్ నగర్





నగర నిజం, జవహర్ నగర్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీ సమీపంలో సర్వే నెంబర్ 704 ప్రాంతంలో మూగజీవాలైన మేకలకు నివాసంగా ఉన్న కొట్టం తగలబెట్టిన ఘటన స్థానికుల్లో ఆగ్రహం రేపుతోంది. ప్రభుత్వ భూమి నాది అంటూ ఓ ల్యాండ్ ఓనర్ ఆ ప్రాంతాన్ని తన అధీనంలోకి తీసుకునేందుకు తప్పుదారులు తొక్కుతూ మేకలు సదుకొనే కొట్టాన్ని కూల్చేసి తగలబెట్టినట్లు తెలిసింది.సంఘటన వల్ల మేకలు భయాందోళనకు గురై చెల్లాచెదురుగా పరుగులు తీసి ప్రాణాలకు ముప్పు వాటిల్లిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్న వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ భూమిపై అక్రమంగా అధికారం చెలాయిస్తూ ఇలా మూగజీవాలపై అమానుషంగా వ్యవహరించడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమిని రక్షిస్తూ మేకలకు మళ్లీ సురక్షిత నివాసం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని కోరుతున్నారు.

## మాజీ ఎంపీపీ యం ప్రియాంక శివశంకర్ గౌడ్ కుమారుడు యం శివంశ్ గౌడ్ జన్మ దిన అయ్యప్ప దేవాలయంలో అన్నదానం



షాద్ నగర్, 6 డిసెంబర్ (నగర నిజం) : నందిగామ అయ్యప్పస్వామి దేవాలయంలో బిక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ కుమారుడు శివంశ్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులందరికీ అన్నదానం కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ దంపతులు పాల్గొని భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు కుమారస్వామి గౌడ్, అశోక్ గౌడ్, రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి, నరేష్, కిరణ్, గిరి, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకమ్మగూడలో ఇంటింటి ప్రచారం వేగం చేస్తున్న అభ్యర్థి గొల్లపల్లి అశోక్

- ఐదో వార్డు అభ్యర్థి గొల్లపల్లి స్వప్న విజయ్ గౌను గుర్తుకు ఓటేసి వార్డ్ నెంబర్ గెలిపిద్దాం



షాద్ నగర్, 6 డిసెంబర్ (నగర నిజం): నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గొల్లపల్లి అశోక్ ఉంగరం గుర్తుకు మద్దతుగా శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజల మద్దతు, ఆశీర్వాదాలతో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఐదో వార్డు నెంబర్ అభ్యర్థి గొల్లపల్లి స్వప్న విజయ్ కూడా పాల్గొని తన గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామాభివృద్ధి కోసం సమగ్ర పథకాలు చేపట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్న హస్తం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి





మహేశ్వరం,డిసెంబర్ 06, (నగరనిజం) : భారీగా బీఆర్ఎస్ బీజేపీ నుండి కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతున్నాయి. శనివారం కందుకూరు మండలం అగర్ మియగూడ నుంచి మహిళలు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. అగర్ మియగూడ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో కేఎల్ ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. బీజేపీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ నీరటి రమేష్ ముదిరాజ్, నరసింహా, లక్ష్మమ్మ సహా పలువురు నాయకులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. గ్రామాభివృద్ధి అధికారంలో ఉన్న హస్తం పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మంచి అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు.పెద్దసంఖ్యలో మహిళలు, యువకులు, ఇతర పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ లో చేరటం సంతోషమన్నారు. కేఎల్ ఆర్ నిలబెట్టిన సర్పంచ్, వార్డు సభ్యులందరినీ భారీ మేజార్టీతో గెలిపించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవట్ కృష్ణ నాయక్ కందుకూరు మాజీ జడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# కొత్వాల్ గూడలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ





- వెంకటాపురం పూర?చంద్ర ముదిరాజ్ స్వామి సారధ్యంలో మహా పడిపూజ
- మహా పడిపూజను ఘనంగా నిర్వహించిన మహేష్, జనార్దన్ రెడ్డి అయ్యప్ప గురు స్వాములు
- మహా పడిపూజకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్

రాజేంద్రనగర్,డిసెంబర్ 6 (నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వెంకటాపురం పూర?చంద్ర ముదిరాజ్ స్వామి సారధ్యంలో... మహేష్, జనార్దన్ రెడ్డి గురుస్వాముల ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకకు కాంగ్రెస్ సీనియర్ నేత మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప మాలధారణ చేసిన స్వాముల బృందం.... శుక్రవారం నాడు వెంకటాపురం పూర?చంద్ర ముదిరాజ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామికి మహా పడిపూజ నిర్వహించిన స్వాము లు....గురు స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు.మహా పడిపూజ అనంతరం బిక్ష స్వీకరించారు. ఈ వేడుకకు మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప గురు స్వాములు మహేష్, వెంకట్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న కస్తూరి నరేందర్ ముదిరాజ్,జెల్లపల్లి నరేందర్ అయ్యప్ప స్వాములతో కలిసి బిక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కస్తూరి నరేందర్ ముదిరాజ్, జెల్లపల్లి నరేందర్..... అయ్యప్ప స్వాములు అత్యంత కఠోర దీక్షలతో స్వామివారిని కొలుస్తుంటారని చెప్పారు. నియమ నిష‘లతో కూడిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అయ్యప్ప స్వాములు దీక్షలు సఫలీకృతం కావాలని కస్తూరి నరేందర్ ముదిరాజ్, జెల్లపల్లి నరేందర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహా పడిపూజకు ముఖ్యఅతిథిగా హాజరైన మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ ను శంషాబాద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటాపురం పూర?చంద్ర ముదిరాజ్ స్వామి, కొత్వాల్ గూడ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ గంధం రవీందర్ ముదిరాజ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాముల తో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేటి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

- పులిమామిడి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రేవెళ్ళే సాయ్ కుమార్



**మహేశ్వరం, డిసెంబర్ 6 ( నగరనిజం ) :** నేటి యువత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని పులిమామిడి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రేవెల్లె సాయికుమార్ పేర్కొన్నారు. శనివారం కందుకూరు మండల పులిమామిడి గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రేవెళ్ళే సాయ్ కుమార్ మాట్లాడుతూ. భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడిగా, బాబా సాహెబ్ చేసిన పోరాటం ఎంతో గొప్పదన్నారు. పేదరికంలో పుట్టి ఎన్నో ఉన్నత డిగ్రీలను సాధించి, అపారమైన విజ్ఞానాన్ని తన రచనల ద్వారా అందించిన అంబేద్కర్ నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. ఆయనను సూర్తిగా తీసుకుని సమాజంలో యువత గొప్పగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వత్తుల నర్సింహ్మా, తిమ్మగల్ల శేఖర్, రేవెళ్ళే మహేష్, పాపగల్ల రాములు, తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో వీర్లపల్లి శంకర్ పర్యటన



**షాద్ నగర్, 6 డిసెంబర్ (నగర నిజం):** గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ రేపు మండలాల్లో పర్యటించనున్నారు. ప్రజలతో కలిసి అభిప్రాయాలు సేకరించి, అభివ ృద్ధి కార్యక్రమాలను వివరించనున్నట్లు సమాచారం.

రేపటి పర్యటన షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి:

9:00 – నందిగామ మండలంలోని అప్పారెడ్డి గూడ గ్రామంలో పర్యటన
10:00 – నందిగామ మండలంలోని వీర్లపల్లి గ్రామంలో పర్యటన
10:40 – నందిగామ మండలంలోని వెంకమ్మ గూడ గ్రామంలో పర్యటన
11:20 – నందిగామ మండలంలోని చేగూర్ గ్రామంలో పర్యటన
12:00 – కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పర్యటన
12:40 – కొత్తూర్ మండలంలోని గూడూర్ గ్రామంలో పర్యటన
1:30 – కొత్తూర్ మండలంలోని తీగాపూర్ గ్రామంలో పర్యటన
2:10– నందిగామ మండలంలోని అంతిరెడ్డి గూడ గ్రామంలో పర్యటన
3:00 – నందిగామ మండల కేంద్రంలో పర్యటన ఈ పర్యటనలో ప్రజల సమస్యలు తెలుసుకునే క్రమంలో గ్రామ అభివ ృద్ధి ప్రణాళికలను కూడా వెల్లడించనున్నారని తెలిసింది.ద

## అందుకే ఇలాంటి పరిస్థితులు

అధికారం కానీ, సంపద కానీ కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతమైతే ఎలాంటి అనర్థాలు జరుగుతాయో ఇండిగో ఉదంతం తెలియజేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పైలట్లను దోపిడీ చేయవద్దని కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం సూచించినప్పటికీ, విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని ఆయన విమర్శించారు. ఫలితంగానే ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు తలెత్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఇండిగో వెనక్కి తగ్గకపోయినా, కేంద్రం మాత్రం తన ఆదేశాలను ఉపసంహరించుకుందని కేటీఆర్ విమర్శించారు. పైలట్ల విషయంలో ఏడాది క్రితం డీజీసీఏ కొన్ని షరతులు విధించిందని ఆయన గుర్తుచేశారు. దేశంలోని విమానయాన సంస్థలు టాటా, ఇండిగో చేతుల్లోనే ఉన్నాయని ఆయన అన్నారు.

# పెద్ద షాపూర్ అభివృద్ధి కోసం సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి

- బొద్దం జ్యోతి శ్రీశైలం యాదవ్
- పెద్ద షాపూర్ లో గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన బొద్దం జ్యోతి





**రాజేంద్రనగర్,డిసెంబర్ 6 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ సమగ్ర అభివ ృద్ధి చెందాలంటే సర్పంచ్ గా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని బొద్దం జ్యోతి శ్రీశైలం యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరెవరికో అవకాశం ఇచ్చారు ఒక్క ఛాన్స్ నాకు ఇవ్వండి అంటూ ఆమె ఓటర్లను అభ్యర్థించారు. శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత బొద్దం శ్రీశైలం యాదవ్ ఈసారి పంచాయతీ ఎన్నికల్లో పెద్ద షాపూర్ సర్పంచ్ స్థానానికి తన సతీమణి బొద్దం జ్యోతి ని అభ్యర్థిగా నిలబెట్టారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా తన భర్త శ్రీశైలం యాదవ్ తో పాటు పలువురు నేతలు కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. పెద్ద షాపూర్ గ్రామపంచాయతీ గా ఏర్పడ్డ నాటి నుండి ఎవరెవరికో సర్పంచ్ గా అవకాశం ఇచ్చారని, ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని జ్యోతి శ్రీశైలం యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ గా గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని తనకు కల్పించాలని ఆమె ఓటర్లను ప్రాధేయపడ్డారు. తనను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటే పెద్ద షాపూర్ గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తానని సునీత శ్రీశైలం యాదవ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. పెద్ద షాపూర్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి పంచాయతీ ఎన్నికల్లో సమర్థులైన అభ్యర్థులను గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మరోవైపు పెద్ద షాపూర్ సర్పంచ్ పదవికి తన సతీమణి బొద్దం జ్యోతి కి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కాంగ్రెస్ నేత బొద్దం శ్రీశైలం యాదవ్ పెద్ద షాపూర్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. తన భార్య సర్పంచ్ గా ఎన్నికైతే ఆమె వెన్నంటి ఉండి గ్రామ అభివ ృద్ధి కోసం పాటుపడతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి జ్యోతిని సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని శ్రీశైలం యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి: ప్రజాప్రతినిధులు





**కొల్లాపూర్ డిసెంబర్ 6 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** పాన్ గల్ మండలంలోని జమ్మాపూర్ గ్రామం లో డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా శనివారం జమ్మాపూర్ గ్రామంలో గ్రామప్రజలు ఘనంగా అంబెద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు రాజకీయ నాయకులు, మాజీ సర్పంచులు, ప్రస్తుత సర్పంచు అభ్యర్థులు , అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ.........ఆయనను ఆద ర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఉన్నా లేకున్నా మంచి ఉన్నత చదువులు చదువుకోవాలని, బి ఆర్ ఎస్ మద్దతు తెలిపిన సర్పంచు అభ్యర్థి ఉన్నత విద్య (ఎం.బి.ఏ) అభ్యసించిన రాచూరి వెంకట్ తెలిపారు. ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయి చదువులు చదువుకోవాలని ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరు బాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బోయిని నాగరాజు చెన్నమ్మ, మాజీ సర్పంచు నాగేంద్రం, వంగూరు భాస్కర్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌన్సిలర్ కుమారుడు జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం



**షాద్‌నగర్, 6 డిసెంబర్ (నగర నిజం):** కొత్తూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ తన కుమారుడు జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.నలభై ఐదు రోజులపాటు ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో మాల ధరించిన అయ్యప్ప స్వాములకు సేవ చేయడం అద ృష్టమని కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ అన్నారు. కొత్తూరు హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాసరి నరసింహ, మాదారం నరసింహ గౌడ్, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు చారి, గోపి, నరసింహ, వడ్ల విఠలచారి , కిషోర్ , పిట్టల శేఖర్ గౌడ్, కరెంట్ బాలు, జావాజీ వంశీ గౌడ్, బైండ్ల శ్రీకాంత్, పెండ్యాల అరుణ్, చరణ్, వీరమోని సిద్ధూ ముదిరాజ్ పాల్గొన్నారు.

# పెద్దతూప్రలో కమలం జెండా ఎగరేస్తాం

- చిటికెల వెంకటయ్య
- పెద్దతూప్ర లో సర్పంచ్ అభ్యర్థి చిటికెల పద్మమ్మ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీజేపీ నేత వెంకటయ్య
- చిటికెల పద్మమ్మను సర్పంచ్ గా ఆశీర్వదించాలని ఓటర్లకు వెంకటయ్య విజ్ఞప్తి



**రాజేంద్రనగర్,డిసెంబర్6 (నగరనిజం ప్రతినిధి):** ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర గ్రామపంచాయతీలో విజయం సాధించి భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ శంషాబాద్ మండలం మాజీ అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య విశ్వాసం ప్రకటించారు. పెద్దతూప్ర ప్రజలు మొదటినుండి భారతీయ జనతా పార్టీకి అండగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు ఈసారి పంచాయతీ ఎన్నికల్లో తన సతీమణి చిటికెల పద్మమ్మను ఆశీర్వదించి సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండల్ భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు, పెద్ద షాపూర్ సిట్టింగ్ మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఈసారి సర్పంచ్ ఎన్నికల బరిలో తన సతీమణి చిటికెల పద్మమ్మను దింపారు. పెద్దతూప్ర సర్పంచ్ స్థానం ఈసారి బీసీ మహిళలకు రిజర్వు కావడంతో ఆయన తన సతీమణిని సర్పంచ్ గా నామినేషన్ వేయించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సర్పంచ్ అభ్యర్థి పద్మమ్మ తో కలిసి డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు చిటికెల వెంకటయ్య. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకున్న ఆయన.... ఈసారి పంచాయతీ ఎన్నికల్లో తన సతీమణి చిటికెల పద్మమ్మను సర్పంచ్ గా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి బీజేపీ బలపరిచిన అభ్యర్థిగా పద్మమ్మకు అవకాశం ఇవ్వాలని ఆయన ఓటర్లను ప్రాధేయపడ్డారు. పెద్దతూప్ర ప్రజలు మొదటినుండి భారతీయ జనతా పార్టీకి అండగా ఉంటూ వస్తున్నారని వెంకటయ్య పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తాను సర్పంచ్ గా పెద్దతూప్ర గ్రామ ప్రజలకు సేవ చేసే అద ృష్టం దక్కిందని చిటికెల వెంకటయ్య తెలిపారు. అయితే ఈసారి ఎన్నికల్లో సర్పంచ్ పదవి మహిళలకు రిజర్వ్ అయినందున తన సతీమణి చిటికెల పద్మమ్మకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. బ్యాట్ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థిగా చిటికెల పద్మమ్మను గెలిపిస్తే పెద్దతూప్ర గ్రామాన్ని మరింతగా అభివ ృద్ధి చేస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. తాను సర్పంచ్ గా ఉన్న కాలంలో గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం తోపాటు వీధి దీపాలు ఏర్పాటు వంటి అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చిటికెల వెంకటయ్య వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆశీర్వాదంతో పెద్దతూప్ర గ్రామపంచాయతీ పై మరోసారి భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరేస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భారతీయ జనతా పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తా



- ముచ్చింతల్ సర్పంచ్ అభ్యర్థి జొన్నాడ రాఘవేందర్
- ముచ్చింతల్ లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు
- స్థానిక నేతలతో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించిన సర్పంచ్ అభ్యర్థి జొన్నాడ రాఘవేందర్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 6 (నగరనిజం ప్రతినిధి):** అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం క ృషి చేస్తానని గులాబీ పార్టీ యువనేత, శంషాబాద్ మండల్ ముచ్చింతల్ సర్పంచ్ అభ్యర్థి జొన్నాడ రాఘవేందర్ ప్రకటించారు.యువకుడినైన తనకు గ్రామ ప్రజలకు సర్పంచ్ గా అవకాశమిస్తే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. శనివారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ అభ్యర్థి జొన్నాడ రాఘవేందర్ తో పాటు స్థానిక నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జొన్నాడ రాఘవేందర్.... అంబేద్కర్ ఆశయాల సాధనే తను లక్ష్యమని ప్రకటించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగా ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు దక్కుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ కల్పించిన హక్కుల ఫలితంగానే నేడు అన్ని వర్గాలకు రిజర్వేషన్లు దక్కుతున్నాయని జొన్నాడ రాఘవేందర్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే రిజర్వేషన్ ఫలితంగా ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో తాను ముచ్చింతల్ సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. గ్రామ ప్రజలు తనపై విశ్వాసముంచి సర్పంచ్ గా ఎన్నుకుంటే అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముచ్చింతల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తానని జొన్నాడ రాఘవేందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా సాధిస్తాం సాధిస్తాం... అంబేద్కర్ ఆశయాలు సాధిస్తాం, అంబేద్కర్ అమర్ రహే అంటూ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా స్థానిక నేతలు, యువతతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE